కార్యకర్తలను కాపాడుకుంటాం

- మరోసారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు కష్టపడదాం
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల, పక్కన రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్‌రెడ్డి, మేయర్ నీతూకిరణ్



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం : బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామ రక్షని.. వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని పార్టీని మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు ఐక్యంగా కష్టపడదామని రాజ్యసభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా తెలిపారు. శుక్రవారం నగరంలోని దుబ్బ మున్నూరుకాపు సంఘంలో 16, 17, 38, 39, 40 డివిజన్లకు సంబంధించి పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిగాల మాట్లాడుతూ, మరోసారి అధికారం మనదేనని, కార్యకర్తలు కార్యదీక్షులై ఇంటింటికి తిరిగి ప్రజలకి అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలియజేయాలన్నారు. సీఎం కేసీఆర్ పార్టీని మరింత బలోపేతం చేసి చైతన్య పర్చేందుకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని ఆదేశించారన్నారు. దేశానికి మోడల్ తెలంగాణ రాష్ట్రం అయితే తెలంగాణకి మోడల్ నిజామాబాద్ అని అన్నారు. నిజామాబాద్ సురక్షిత నగరం కావడంతోనే అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడుతూ స్థానిక యువతకి ఉపాధి కల్పిస్తున్నాయన్నారు. ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే నగరంలో ఐటీహబ్‌ను నిర్మిస్తున్నామన్నారు. న్యాక్ భవనం, మినీ ట్యాంక్‌బండ్ నిర్మించి న్నామన్నారు. ఆధునిక సౌకర్యాలతో వైకుంఠధామాలు నిర్మాణం కొనసాగుతుందన్నారు. సమీకృత మార్కెట్ లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. నగరాభివృద్ధిని చూసిన సీఎం కేసీఆర్ రూ. 100 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థి పైన రూ. 1.20 లక్షల ఖర్చు చేస్తోందన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌కు మద్దతివ్వాలన్నారు. ఈసందర్భంగా కార్యకర్తలకి స్వయంగా ఎమ్మెల్యే బిగాల వడ్డించి అక్కడే భోజనం చేశారు. అనంతరం 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరామ్, నాయకులు వెంకటి,కామారెడ్డి మల్లేష్ ఎమ్మెల్యే గణేష్ బిగాల, కేఆర్ సురేష్ రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి దండు నీతూ కిరణ్, నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ మేయర్ ఆకుల సుజాత పార్టీ నగర అధ్యక్ష-కార్యదర్శులు సిర్ప రాజు,యెనుగందుల మురళి ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జక్రాన్‌పల్లిలో చలివేంద్రం ఏర్పాటు



జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ జక్కం చంద్రకళ, ఎస్సై శ్రీకాంత్ శుక్రవారం ప్రారంభించారు. పిప్రెర గంగాధర్(గంగాజలం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్, ఎస్సై ప్రారంభించి మాట్లాడారు. ఉపసర్పంచ్ జక్కం బాల్‌కిషన్, ఎంపీటీసీ సభ్యులు గంగారెడ్డి, తలారి మరియా సతీష్, మాజీ ఎంపీపీలు అనంత్‌రెడ్డి, అప్పాల రాజన్న, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సిరికొండ : మండలంలోని గడ్కోల్‌లో ఒకటో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ రాచకొండ దేవాగౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ రవిందర్, బీఆర్ఎస్ నా యకులు కట్ట సురేష్, నర్సారెడ్డి, గంగారెడ్డి, జీ కెరెడ్డి, శ్రీనివాస్, బక్కన్న, చిన్న సాయన్న పాల్గొన్నారు.

ధర్మారం తండాలో..

నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం ధర్మారం తండాలో శుక్రవారం సీసీరోడ్డు పనులను వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, సర్పంచ్ ధరంశోత్ గంగారాం, ఎంపీటీసీ మంత్రి శైలజలు ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 10లక్షలతో సీసీరోడ్డు పనులకు ప్రజాప్రతినిధులు, నాయకులు పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మీసాల మధు కర్ రావు, నాయకులు ప్రేమ్‌నాయక్, రామ్‌గోపాల్‌రెడ్డి, శివలాల్, లక్ష్మన్, ప్రజలు పాల్గొన్నారు.

చాంద్‌మియా బాగ్‌లో..

జక్రాన్‌పల్లి : మండలంలోని చాంద్‌మియాబాగ్‌లో డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ కుంచాల విమల శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ నుంచి 1.2 కి.మీ రోడ్డుకు రూ. కోటి 37లక్షలు మంజూరయ్యాయన్నారు. చాంద్‌మియాబాగ్ నుంచి చేంగల్ వరకు రూ.18 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. పడకల్ సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు ఎస్ గంగారెడ్డి, కలిగోట్ ఎంపీటీసీ సభ్యురాలు జయ గిరిగౌడ్, నాయకులు కాట్‌పల్లి విజయ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, ఆర్అండ్‌బీ ఏఈ ప్రవీణ్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలలో ద్రావణం పిచికారి

సిరికొండ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులను శుక్రవారం శుభ్రం చేశారు. ఈ నెల 3వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గదులను శుభ్రం చేసి సోడియం హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. సర్పంచ్ యెన్నం రాజారెడ్డి, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్‌లు పారిశుధ్య సిబ్బందిచే పాఠశాలలో సానిటేషన్ చేయించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సిరికొండ : మండలంలోని రావుట్ల గ్రామంలో బాధితుడు ముత్తెన్నకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ నుండి వైద్య ఖర్చులు మంజూరు చేయించారన్నారు. నాయకులతోట రాజన్న, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవలు ఎంతో ఘనం



నిజామాబాద్ సిటీ : గుండారంలో వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ చేసిన సేవలు ఎంతో ఘనమని గుండారం సర్పంచ్ లక్ష్మణ్‌రావు అన్నారు. గ్రామంలో వారంరోజుల పాటు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సర్వే, పరిసరాలు పరిశుభ్రత చేశారు. ఈ కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో నిర్వహించిన సర్వే రిపోర్ట్‌ను ప్రజాప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంకాల గంగాధర్, ఉపసర్పంచ్ శంకర్ రెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ



మోపాల్ : నగర శివారులోని బోర్గాం(పి) గ్రామంలో విశ్వబ్రహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డితో కలిసి ధర్పల్లి జెడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ శుక్రవారం భూమిపూజ చేశారు. హాల్ నిర్మాణానికి ఎస్.డి.ఎఫ్ నిధుల నుండి రూ.8 లక్షలు కేటాయించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు ఈగ గంగారెడ్డి , కార్పొరేటర్ సౌజన్య, డీసీసీబీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, నుడా డైరెక్టర్ అఖిలాష్, నాయకులు నర్సారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హన్మాండ్లు,ఎర్రన్న,రామోహన్‌చారి పాల్గొన్నారు.

యోగాసనాలతో ప్రసవాలు సులభం



డాక్టర్ ఐశ్వర్యను సన్మానిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

నిజామాబాద్ సిటీ : గర్భిణులు నిత్యం కొన్ని యోగాసనాలు చేస్తే కడుపులో బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందని, ప్రసవాలు సులభంగా జరుగుతాయని ఆరోగ్య రక్ష నేచర్ కేర్ యోగా అండ్ బ్యూటీ కేర్ డైరెక్టర్ డాక్టర్ ఐశ్వర్య తెలిపారు. శుక్రవారం నగరంలోని సుభాష్‌నగర్ ఆరోగ్య రక్ష కేంద్రంలో ఆరోగ్య రక్ష నేచర్ కేర్ యోగా అండ్ బ్యూటీ కేర్ ఆధ్వర్యంలో ప్రెగ్నెన్సీ వెల్నెస్ వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్‌లో డాక్టర్ ఐశ్వర్య మాట్లాడుతూ గర్భిణులు డాక్టర్లు బెడ్ రెస్ట్ తీసుకోమని చెప్పినప్పటికీ బెడ్ పైనే ఉంటూ చేసే కొన్ని యోగాసనాలను చేసి చూపించారు. పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు పోషకాహారం, చిరుధాన్యాల వలన కలిగే ప్రయోజనాలపై వివరించారు. జిల్లా సంక్షేమ అధికారిణి సుధారాణి, సీడీపీవో సౌందర్య, సూపరింటెండెంట్ ఇందిరా, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



న్యూట్రిషన్ కిట్లు ఇస్తున్న వైద్యుడు రమణమోహన్

నిజామాబాద్ సిటీ : విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, యోగా ఎంతో అవసరమని జిల్లా ఆయుష్ అధికారి డా. డీఎస్ రమణమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నిజామాబాద్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో నగరంలోని కసాబ్‌గల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ విద్యార్థులకు ఆరోగ్య విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. డీఎస్ రమణ మోహన్ మాట్లాడుతూ సంప్రదాయ వైద్య పద్ధతులతో సులభంగా ఔషధ మొక్కల నుంచి వంటింటి దినసులతో పోషకాహారం, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం కాపాడుకునే పద్ధతులను వివరించారు. అలాగే వారికి న్యూట్రిషన్ కిట్లు అందించారు. రక్త హీనత, రోగనిరోధక శక్తితో బాధపడకుండా విద్యార్థులకు రాగి లడ్డులను పంపిణీ చేశారు. ఇప్పటివరకు జిల్లాలో మార్చి 25వ తేదీ నుంచి ఆయుష్ ఆధ్వర్యంలో 14 స్కూళ్లలో సుమారు 5వేలకు పైగా విద్యార్థులకు ఆయుష్ సేవలను అందించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వనిత, స్కూల్ హెచ్ఎం శోభరాణి, ఆయుష్ నోడల్ టీచర్ సమత, ఆయుష్ వైద్య సిబ్బంది పురుషోత్తం, వరలక్ష్మి, పాల్‌రాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం



డిచ్‌పల్లి : శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో శుక్రవారం శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు సుమిత్ దేశ్‌పాండే ఆధ్వర్యంలో అర్చకులు స్వామి వారి పట్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గజవాడ రాందాస్ గుప్త, ఆలయ కమిటీ చైర్మన్ పొద్దుటూరి మహేందర్‌రెడ్డి, సర్పంచ్ గడ్డం రాధకిష్టారెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, ఉపసర్పంచ్ ఆసది రవీందర్, గజవాడ రాములు, గజవాడ విజయనాథ్, వార్డుమెంబర్లు, వీడీసీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు. బూస చిన్న నర్సయ్య (బక్కన్న), రవీందర్, లొక్కిడి యాదగిరి, ప్రవీణ్, సుమన్ భక్తులకు అన్నదానం చేశారు.

తొర్లికొండ ఆలయంలో యజ్ఞం



జక్రాన్‌పల్లి : మండలంలోని తొర్లికొండలోని స్వయంభు శిలాతీర్థ శ్రీ వెంకటేశ్వర ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం ముగిశాయి. వార్షికోత్సవంలో చివరి రోజు యజ్ఞహోమం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ భూమేశ్వర్, ఎంపీటీసీ సభ్యుడు సంకెపల్లి పద్మ, కమిటీ సభ్యులు శేఖర్‌గౌడ్, రాజమల్లు, భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉత్సవాలు



సిరికొండ : మండల కేంద్రంలో గల శ్రీ శేషసాయి లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో 60వ వార్షిక ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అర్చకులు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. యజ్ఞం నిర్వహించారు. పూజల్లో ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ లింబాద్రి, గంగాధర్, పెద్ద రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని సుభాష్‌నగర్ రామాలయంలో ఉత్సవాల్లో భాగంగా రథం లాగుతున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా - నిజామాబాద్ సిటీ

సంక్షిప్తం

పాఠశాలలో స్టేజీ ప్రారంభం



సిరికొండ(ధర్పల్లి) : ధర్పల్లి మండలంలోని దుబ్బాకలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన స్టేజీని సర్పంచ్ వెంకటేష్ శుక్రవారం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి తన తండ్రి గుమ్మడి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఒక లక్ష డైబ్బై వేలతో స్టేజీని నిర్మింపచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రతాప్‌గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ నర్సయ్య, వీడీసీ చైర్మన్ రమేష్, గోవర్ధన్ రెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సెస్సీ విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం కాలూర్, ఖానాపూర్ గ్రామానికి చెందిన 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం కేసీఆర్ సేవాదళ్ కార్యదర్శి కోర్వ దేవేందర్ పరీక్షల ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నుడా డైరెక్టర్ సంతోష్, కోర్వగంగాధర్, సాలుగారి మోహన్, శ్రీనివాస్, సాయికుమార్, జయంత్, గోపాల్‌రెడ్డి, ప్రవీన్, నవీన్, గంగాధర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

సిరికొండ(ధర్పల్లి) : ధర్పల్లి మండల కేంద్రంలో భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లను కాంప్లెక్స్ హెచ్ఎం నారాయణ శుక్రవారం పంపిణీ చేశారు. ఏంఈవో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు రామాగౌడ్ 20 దుప్పట్లను వితరణ చేశారు. ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సుస్మితకుమారి, మురళి, రవి పాల్గొన్నారు.

బర్ధిపూర్‌లో ఇఫ్తార్

డిచ్‌పల్లి : మండలంలోని బర్ధిపూర్ గ్రామ సర్పంచ్ నీరడిసుజన ఆధ్వర్యంలో శుక్రవారం రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నీరడి పద్మారావు, మైనారిటీ నాయకులు అక్తర్, షాదుల్లా, బాబు, అఫ్జల్, అజ్మల్, అజహర్, రజాక్ పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి పాటుపడదాం



నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం గుండారం సొసైటీ అభివృద్ధికి పాటుపడుతామని సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం గుండారం సొసైటీ మహాజన సభ దాసరి శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. రూ. 60 లక్షల లాభాలను సొసైటీలో 16ఏళ్లుగా ఉన్న అప్పులను తీర్చటం జరిగిందన్నారు. సర్పంచ్ లక్ష్మన్‌రావు, ఎంపీటీసీ అంకాల గంగాధర్, సీఈవో లక్ష్మి, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బీసీ జర్నలిస్టులు ఉద్యమించాలి

నిజామాబాద్ నాగారం : జర్నలిస్టులు రాజ్యాధికారం కోసం తమ వంతు పాత్ర పోషించాలని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు జర్నలిస్టులకు సూచించారు. శుక్రవారం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో నగర ప్రెస్‌క్లబ్‌లో సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో ఏప్రిల్ 8న బీసీ జర్నలిస్టుల సదస్సు ఉందని, ఉమ్మడి జిల్లా బీసీ జర్నలిస్టులు హాజరుకావాలన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఆర్యనగర్ శ్రీ సీతా రామలయం ఆలయంలో శుక్రవారం 12వ బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు శ్రీరాముడికి మహాసామ్రాజ్య పట్టాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ న్యాతికాల గంగాధర్, ప్రధాన కార్యదర్శి పురాణం రమేష్, కోశాధికారి సీహెచ్ సత్యనారాయణ, నర్సింలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

గుండారంలో ఘనంగా బాలసభ



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలసభ ఘనంగా జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో చివరి బాల సభలో ఆరవ, ఏడవ, ఎనిమిదవ తరగతి విద్యార్థులు పలు నాటికలు, నృత్యాలు ప్రదర్శించారు. ఈ బాలసభ పిల్లలలో దాగి ఉన్న కళాప్రతిభను వెలికితీసేలా విజయవంతం కావటంపై హెచ్ఎం అహల్యా పిల్లలకు మార్గదర్శనం చేసిన ఉపాధ్యాయులు ఇందిరా, కాసర్ల నరేష్‌రావులను అభినందించారు.

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగరాజు



సుభాష్‌నగర్ : బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోడూరు నాగరాజును నియమించారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ కార్యాలయంలో ఆయనకు పార్టీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య నియామకపత్రం అందజేశారు. నాయకులు శ్రీనివాస్‌శర్మ, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే సేవాభావాన్ని అలవర్చుకోవాలి



సర్టిఫికెట్లతో వలంటీర్లు

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాంకిషన్‌రావు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కంజర్ గ్రామంలో మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గిరిరాజ్ కళాశాల ఎన్ఎస్ఎస్-3, 5 యూనిట్ల ఆధ్వర్యంలో సిర్‌పూర్, మోపాల్, ఎస్‌వీ కళాశాల ఆధ్వర్యంలో నర్సింగ్‌పల్లిలో శిబిరాలు ముగింపు కార్యక్రమాల్లో భాగంగా వలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశాయి. సిర్‌పూర్‌లో వలంటీర్లు సిర్‌పూర్ గడిని సందర్శించారు. ఉ మెన్స్ కళాశాల కరస్పాండెంట్ కిషన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ భారతిరెడ్డి, ఎస్‌వీ ప్రిన్సిపాల్ హరిప్రసాద్, సుమలత, మౌనిక, అంబర్‌సింగ్, సునీత, సర్పంచులు భరత్, రవి, ముత్యంరెడ్డి, ఎంపీటీసీ శ్రావణ్, ఉపసర్పంచి చిన్నారెడ్డి, నాయకులు, సొసైటీ చైర్మన్లు శ్రీనివాస్‌రావు, ఉమాపతిరావు,భూమయ్య ఉన్నారు.

కొనుగోళ్లు సజావుగా సాగేలా చర్యలు



మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేలా చర్యలు చేపడుతున్నామని బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బాడ్సి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో చైర్మన్ అధ్యక్షతన మహజన సభ నిర్వహించారు. ఈసందర్భంగా గత సీజన్‌కు సంబంధించి ఆదాయ, వ్యయాల నివేదికను సీఈఓ నర్సయ్య చదివి విన్పించారు. నివేదికలోఖర్చుల అర్థమయ్యేలా ఉండాలని సభ్యులు పేర్కొన్నారు. ముదక్‌పల్లి కార్యాలయం నిర్వహణపై దృష్టిసారించాలని, ధాన్యం రవాణాకు సంబంధించి లారీల డ్రైవర్లకు రూ.2 వరకు బత్తాను అరికట్టే వి ధంగా చూడాలని చైర్మన్‌కు తెలియజేశారు. రుణమాఫీ ఎంతమందికి వచ్చిందని, ప్రయివేటు బ్యాంకులకు మాత్రమే రుణమాఫీ రావడంపై సభ్యులు మండిపడ్డారు. సొసైటీల చైర్మన్లు, సీఈఓలు కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కాగా రూ.లక్ష ఒకేసారి రుణమాఫీ చేయాలని రైతు లు తీర్మానంచేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్ రాజాకిషన్, రైతు లు, నాయకులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సక్రమంగా చెల్లించాలి



మాట్లాడుతున్న చైర్మన్ గంగారెడ్డి

సిరికొండ : సహకార సంఘం నుండి రైతులు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని, అలా చెల్లిస్తేనే సంఘం అభివృద్ధి చెందుతుందని సిరికొండ పీఏసీఎస్ చైర్మన్ మైలారం గంగారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో మహాజన సభ సమావేశంను శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో కాని, ఎరువుల విషయంలో ఇబ్బందుల్లేకుండా చూస్తున్నామన్నారు. ఎన్‌డీసీసీ బ్యాంకు నుండి ఓటీఎస్ స్కీం ద్వారా ఐవోడీలపై 30 శాతం రాయితీ, పీనల్ వడ్డీ మొత్తం మాఫీ చేస్తున్న పథకాన్ని జూన్ 30 వరకు పొడగించాలని తీర్మానించారు. ప్రభుత్వం చేపట్టిన లక్ష రుపాయల రుణమాఫీని ఒకే విడతలో పూర్తిగా చేయాలని, ఏప్రిల్ మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. డైరెక్టర్లు నర్సింహారెడ్డి, గంగాధర్, రమేష్, బాబన్న, చిన్నరెడ్డి, గోవింద్, నర్సయ్య, సంతోష్‌రెడ్డి, సీఈవో అలీ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆదాయం రూ. 37 కోట్లు

నిజామాబాద్‌నాగారం : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం రూ. 37 కోట్లు వచ్చింది. గత నెల రోజులుగా ఆస్తి పన్ను వసూళ్ల కోసం ప్రత్యేకంగా డ్రైవ్ చేపట్టారు. మున్సిపాలిటీలోని అన్నిశాఖల అధికారులను సైతం ఆస్తి పన్ను రాబట్టడానికి బాధ్యులను చేశారు. ఈ ఏడాది రూ. 47కోట్ల టార్గెట్ పెట్టారు. నగరంలోని 60 డివిజన్లు, 97,000 నివాసాలున్నాయి. మార్చి నెల చివర్లో 100శాతం పన్నుచెల్లించిన వారికి 5శాతం రిబేట్‌ను మున్సిపల్ శాఖ ప్రకటించింది.

స్థలదాత విగ్రహం ఆవిష్కరణ



డిచ్‌పల్లి : డిచ్‌పల్లి మండలం కొరట్‌పల్లికి చెందిన దివంగత రిటైర్డ్ డీఎస్పీ గుజ్జుల ధర్మారెడ్డి 2002లో పాఠశాల నిర్మాణం కోసం 4ఎకరాల 29 గుంటల భూమిని ఉచితంగా అందజేశారు. విలువైన స్థలాన్ని పాఠశాల కోసం ఇచ్చిన ధర్మారెడ్డి జ్ఞాపకార్థం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ధర్మారెడ్డి కొడుకులు, కూతుళ్లు, మనవరాలు చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరింపజేశారు. అనంతరం వారిని సర్పంచ్ శ్రీజ ప్రమోద్, ఉపసర్పంచ్ నవీన్‌రెడ్డి, ఎంపీటీసీ గోదావరి సాయారెడ్డి, వీడీసీ సభ్యులు సన్మానించారు. వార్డుమెంబర్లు నవీన్, గంగాధర్, జలంధర్, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,025	వెండి (కిలో)	71,000
22 క్యారెట్స్	54,413	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	క్యాప్సికం	50	70
బెండకాయ	40	60	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	40	60
దొండకాయ	30	50	దోసకాయ	20	40
బీర్నీసుకాయ	40	60	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	25	50	గోబిపువ్వు	20	40
పాలకూర	25	50	బీట్‌రూట్	20	40
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	25	50	చిక్కుడుకాయ	60	80
పుదీనా	30	60			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1- దసరా - 10.20, 1.30, 4.10, 7.30, 10.30

స్క్రీన్-2- దంజియన్స్ అండ్ డ్రాగన్స్ (ఇంగ్లీష్) 10.30, 7.30; భోలా (హిందీ-3డీ) - 1.35; దాస్ కా దమ్కీ -4.30, 10.40

స్క్రీన్-3- భోలా (హిందీ-3డీ) - 10.20, 7.45, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- భోలా (హిందీ-3డీ) - 12.30, 3.40, 7.30, 10.40

స్క్రీన్-2 - జాన్‌విక్ చాప్టర్-4 (ఇంగ్లీష్) - 12.20; దసరా - 3.50, 7.15, 10.30

స్క్రీన్-3- దాస్ కా దమ్కీ -12.00; జాన్‌విక్ చాప్టర్-4 (ఇంగ్లీష్) - 3.10, 6.40, 10.10

స్క్రీన్-4- దంజియన్స్ అండ్ డ్రాగన్స్ (ఇంగ్లీష్) 1.15, 10.20; పరారీ - 4.10 దాస్ కా దమ్కీ - 7.10

దేవి — దాస్ కా దమ్కీ

నటరాజ్ — భోలా (హిందీ-3డీ)

లలితామహల్ — దసరా

విజయ్ — బలగం